జమలాపురం ఆలయంలో ప్రత్యేక పూజలు

స్వామికి ముత్యాలకవచాన్ని అందజేస్తున్న దాత వెంకటశ్రీనివాసరావు దంపతులు

ఎర్రుపాలెం, సెప్టెంబర్ 28: తెలంగాణ తిరుపతిగా పేరుగాంచిన జమలాపురం వేంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం తెల్లవారుజామున 4.30 గంటల నుంచి సుప్రభాత సేవతో ప్రారంభించి తదుపరి సర్వాంగాభిషేకం, సమస్రనామార్చన అనంతరం 7 గంటల నుంచి భక్తులకు స్వామి వారి దివ్యదర్శనం అందజేశారు. అనంతరం భక్తులు అన్నప్రసాదాన్ని స్వీకరించారు. భక్త కల్యాణంలో ఇరువురు పుణ్య దంపతులు పాల్గొన్నారు. అలివేలుమంగమ్మకు విజయవాడకు చెందిన కుప్ప వెంకట శ్రీనివాసరావు దంపతులు ముత్యాల కవచం అలంకారాన్ని రూ.2లక్షలతో తయారు చేయించి సమర్పించారు. ఈ అలంకారాన్ని దేవస్థాన ధర్మకర్త ఉప్పల శ్రీరామచంద్ర మూర్తి, ఆలయ పర్యవేక్షకులు కే.విజయకుమారి, ఆలయ పరధాన అర్చకులు ఉప్పల శ్రీనివాసశర్మ స్వీకరించారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఖమ్మం గ్రానైట్ స్లాబ్ ఫ్యాక్టరీ ఓనర్స్ అసోసియేషన్ కార్యవర్గం ఎన్నిక

యుగంధర్ అధ్యక్షుడు

గోపాల్‌రావు కార్యదర్శి

పరమేశ్వర్‌రెడ్డి కోశాధికారి

రఘునాథపాలెం, సెప్టెంబర్ 28: ఖమ్మం గ్రానైట్ స్లాబ్ ఫ్యాక్టరీ ఓనర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక శనివారం ఖమ్మం సీక్వెల్ రిసార్ట్స్‌లో ఉత్కంఠ భరితంగా జరిగింది. మొత్తం 447ఓట్లకు గానూ ఎన్నిక జరిగింది. అధ్యక్షుడిగా పాటిబండ్ల యుగంధర్, కార్యదర్శిగా కమర్తపు గోపాలరావు, కోశాధికారిగా మారెంరెడ్డి పరమేశ్వర్‌రెడ్డి, సంయుక్త కార్యదర్శులుగా షేక్ రియాజ్, చావా రామ్మూర్తి గెలుపొందారు. ఉపాధ్యక్షులుగా కొనకంచి శ్యాంప్రసాద్ ముఖర్జీ, తమ్మినేని సాగర్ ఎన్నికయ్యారు. ఈసీ మెంబర్లుగా దొండేటి సేద్వాన్, పెరుమాళ్లపల్లి రవికుమార్, మావిలేటి అనిల్‌కుమార్, బానోతు లాల్‌ప్రతాప్, బొల్లారెడ్డి రాజగోపాల్‌రెడ్డి ఎన్నికయ్యారు.

పలువురికి నివాళి అర్పించిన లింగాల

మాణిక్యమ్మ చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న జడ్పీ మాజీచైర్మన్ లింగాల కమల్‌రాజు

ఎర్రుపాలెం, సెప్టెంబర్ 28: జడ్పీ మాజీచైర్మన్ లింగాల కమల్‌రాజు శనివారం మండలంలో పర్యటించి పలుకుటుంబాలను పరామర్శించారు. తొలుత శఖునవీడు గ్రామంలో ఏఎంసీ మజీ చైర్మన్ చావా రామకృష్ణ గృహంలో బీఆర్ఎస్ నాయకులతో సమావేశం నిర్వహించారు. అనంతరం మెలుగుమాడు గ్రామంలో జంగం మాణిక్యమ్మ ఇటీవల మృతిచెందడంతో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. మధిర ఎంపీడీవో కార్యాలయంలో టెక్నికల్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న పెద్దగోపవరం గ్రామానికి చెందిన మందా నాగేశ్వరరావు,తక్కెళ్లపాడు గ్రామానికి చెందిన తుంపతి తేరేజమ్మ మృతిచెందడంతో మృతుల భౌతికకాయానికి నివాళులు అర్పించి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. నివాళి అర్పించిన వారిలో ఏఎంసీ మాజీ చైర్మన్లు చావా రామకృష్ణ, చిత్తారు నాగేశ్వరరావు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పంబి సాంబశివరావు, నాయకులు శ్రీనివాసరెడ్డి, రామకోటయ్య, భాస్కర్ రెడ్డి, కిశోర్‌బాబు, మల్లికార్జున్‌రెడ్డి, శ్రీనివాసరావు, నాగేశ్వరరావు, చంద్రశేఖర్‌రెడ్డి, శివాజీ, భాస్కర్, పవన్, వెంకటనారాయణ, పుల్లారెడ్డి, కార్యకర్తలు ఉన్నారు.

మండలంలో మహిళా ఓటర్లే అధికం

కూసుమంచి, సెప్టెంబర్ 28: మండలంలో మహిళా ఓటర్లే అధికంగా ఉన్నారు. 41 గ్రామ పంచాయతీల్లో 364 వార్డులుండగా 49,451మంది ఓటర్లు ఉన్నారు. ఓటర్ల జాబితాలను గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో నోటీస్ బోర్డుల్లో ఉంచారు. మండలంలో 49,451 మంది ఓటర్లు ఉండగా వారిలో మహిళా ఓటర్లు 23,922 మంది, పురుషులు 25,528 మంది ఓటర్లు, గట్టుసింగారంలో ఒక ట్రాన్స్‌జెండర్ ఓటరు ఉన్నట్లు ఎంపీడీవో వేణుగోపాల్‌రెడ్డి తెలిపారు.

శ్రీకృష్ణప్రసాద్ స్కూల్‌లో బతుకమ్మ వేడుకలు

బతుకమ్మ ఆడుతున్న నిషితశర్మ

ఖమ్మం ఎడ్యుకేషన్, సెప్టెంబర్ 28: నగరంలోని శ్రీకృష్ణప్రసాద్ మెమోరియల్ స్కూల్‌లో శనివారం ముందస్తు బతుకమ్మ వేడుకలను నిర్వహించారు. స్కూల్ చైర్‌పర్సన్ నిషితశర్మ పాల్గొని విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలిసి బతుకమ్మ ఆడారు. బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds

BUSINESS OFFER
★మీరు ఒక దుకాణదారా? మీకు ప్రతినెలా ఆదాయం కావాలా? మీ దుకాణానికి ప్రచార ప్రకటనలు జోడించి ప్రతినెలా 7,000/- ఇస్తాము. Ph: 9948000371, 9948000373.
NT-338751-All

WANTED PLOTS
★హైదరాబాద్, హయత్ నగర్, పెద్ద అంబర్‌పేట్, కోహెడ, పసుమాముల, అబ్దుల్లాపూర్‌మెట్, బాటసింగారం, శ్రీమిత్ర, జనచైతన్య, గ్రీన్‌సిటీ, మౌంట్ ఒపేరా, సింగరేణికాలనీలో ప్లాట్లు కొనబడును. No Broakers. 9553973999 / 6303049720.
NT-336725-All

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

CHANGE OF NAME
I, Bommarthi Karunakar S/o. Seetha Ramulu, R/o. 4-40/1, Balapeta, Ballepalli, Khammam Urban, KHAMMAM Dt. I have changed my Daughter name from BOMMARTHI JEEVANI (old name) to BOMMARTHI BHAVITHA SRI (New name) for all purposes for all future purposes.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో
ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల
ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

రేబిస్ వ్యాధిపై ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలి

పశుసంవర్ధకశాఖ జేడీ వేణుమనోహర్‌రావు

చింతకాని: నాగులవంచలో మాట్లాడుతున్న జేడీ వేణుమనోహర్‌రావు, మధిరలో డాక్టర్ కృష్ణారెడ్డి

చింతకాని, సెప్టెంబర్ 28: కుక్కల ద్వారా మనుషులకు సంక్రమించే రేబిస్ వ్యాధిపై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలని, వాటికి క్రమం తప్పకుండా వాక్సిన్ అందించాలని పశుసంవర్ధకశాఖ జేడీ వేణుమనోహర్‌రావు తెలిపారు. శనివారం మండలంలోని నాగుల వంచ కళాశాలలో ప్రపంచ రేబిస్ దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆయన విద్యార్థులతో మాట్లాడారు. కుక్కల లాలాజలం, పళ్ల ద్వారా వైరస్ కణాలు మనుషుల శరీరంలోకి ప్రవేశిస్తాయని అన్నారు. కుక్క కరచిన వెంటనే వైద్యాధికారులను సంప్రదించి వైద్యం చేయించుకోవాలని అన్నారు. మండలంలో పశువుల యజమానులు తమ పశువులకు క్రమం తప్పకుండా టీకాలు వేయించుకోవాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో మండల పశువైద్యాధికారులు బీ శ్రీనివాస్, టీ రాంజీ, ప్రిన్సిపాల్ నవీన్‌బాబు, పశువైద్య సిబ్బంది, గోపాల మిత్రలు, విద్యార్థులు పాల్గొన్నారు.

రేబిస్ వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలి

ముదిగొండ, సెప్టెంబర్ 28: రేబిస్ ప్రాణాంతకమైన వైరస్ అనీ దానిపట్ల అప్రమత్తంగా ఉండాలని పశువైద్యాధికారి అశోక్ అన్నారు. ప్రపంచ రేబిస్ నివారణ దినోత్సవం సందర్భంగా శనివారం ముదిగొండలోని జూనియర్ కళాశాలలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేబిస్ ప్రధానంగా కుక్క కరవటం, పెంపుడు కుక్కల నుంచి వైరస్ సోకుతుందని అన్నారు. రైబిస్ వ్యాధిపై వ్యాసరచన పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు.

మధిరలో అవగాహన సదస్సు..

మధిర, సెప్టెంబర్ 28: ప్రపంచ రేబిస్ వ్యాధి దినోత్సవం సందర్భంగా పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో స్థానిక శ్రీనిధి డిగ్రీ కళాశాలలో శనివారం విద్యార్థులకు రేబిస్‌వ్యాధిపై పశువైద్యాధికారి డాక్టర్ కృష్ణారెడ్డి అవగాహన కల్పించారు. రేబిస్‌వ్యాధి ప్రమాదకరమైందని, పెంపుడు కుక్కల యజమానులు సకాలంలో వ్యాధి నివారణ టీకాలు ఇప్పించాలని, కరిచిన కుక్కల పట్ల అప్రమత్తంగా ఉండి తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల విద్యార్థులకు ర్యాబిస్ వ్యాధిపై వ్యాసరచన పోటీలు నిర్వహించి మెమోంటోలు అందజేశారు. కార్యక్రమంలో మున్సిపాలిటీ హెల్త్ అసిస్టెంట్ రేవతి, అనిల్‌కుమార్, ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ బుచ్చిబాబు, అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ సాంబశివరావు, బట్టా వెంకట్, అధ్యాపక బృందం, స్టాఫ్, విద్యార్థులు, పశువైద్య సిబ్బంది ఎండీ రఫీఅహ్మద్, లక్ష్మణ్‌రావు, కిరణ్, కొండలరావు, రమేశ్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

పిండిప్రోలులో..

తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 28: మండలంలోని పిండిప్రోలు ప్రభుత్వ జూనియర్ కళాశాల్లో శనివారం ప్రపంచ రేబిస్ దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. మండల పశువైద్యాధికారి అనుష మాట్లాడుతూ కుక్క కరిచినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎస్ శ్రీనివాసరావు, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ముదిగొండ: బహుమతులు అందజేసిన దృశ్యం, తిరుమలాయపాలెం: మాట్లాడుతున్న పశువైద్యాధికారి అనుష

భగత్‌సింగ్ స్ఫూర్తితో ఉద్యమించాలి

మధిర: భగత్‌సింగ్‌కు నివాళి అర్పిస్తున్న ఏఐఎస్ఎఫ్ నాయకులు, కూసుమంచి (నేలకొండపల్లి)లో.., వేంసూరు: భగత్‌సింగ్‌కు నివాళి అర్పిస్తున్న నాయకులు

మధిర, సెప్టెంబర్ 28: విప్లవ ఉద్యమాలకు దిక్సూచీ భగత్‌సింగ్ అని, ఆయన స్ఫూర్తితో ఉద్యమించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు మడుపల్లి లక్ష్మణ్ అన్నారు. శనివారం ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో భగత్‌సింగ్ జయంతి సందర్భంగా స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద ఉన్న భగత్‌సింగ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం లక్ష్మణరావు మాట్లాడుతూ 23 ఏళ్లకే ఉరికంభం ఎక్కిన వేగుచుక్క అన్నారు. కార్యక్రమంలో నాయకులు అన్నవరపు అయ్యప్ప, క్రాంతి, సాయి మణికంఠ, గోపి, మోహన్, నవీన్, నరేంద్ర, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

కూసుమంచి(నేలకొండపల్లి)లో..

కూసుమంచి(నేలకొండపల్లి), సెప్టెంబర్ 28: భగత్‌సింగ్ జయంతిని పురస్కరించుకుని నేలకొండపల్లిలో చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో మారిశెట్టి వెంకటేశ్వర్లు, గండారపు రామారావు, గుడిమెట్ల శ్రీనివాసరావు, బడుగు మాధవరావు, గుగులోత్ స్వామినాయక్, దొండా వెంకన్న, మహేశ్వరం అప్పారావు, అడికొప్పుల ఉమాచారి, పిట్టల వెంకన్న, కాశబోయిన చంద్రం పాల్గొన్నారు.

భగత్‌సింగ్ నేటి యువతకు ఆదర్శం

వేంసూరు, సెప్టెంబర్ 28: బ్రిటీష్ వారిని గడగడలాడించిన విప్లవ యోధుడు భగత్‌సింగ్ జీవితం నేటి యువతకు ఆదర్శప్రాయమని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు దండు ఆదినారాయణ అన్నారు. శనివారం భగత్‌సింగ్ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూల మాల వేసి నివాళి అర్పించారు.

పాఠశాలకు పుస్తకాలు అందజేత

సత్తుపల్లి, సెప్టెంబర్ 28: తల్లాడ మండలంలోని కుర్నవల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు ఉస్మానియా యూనివర్సిటీ రిటైర్డు ప్రొఫెసర్ కట్టా సత్యప్రసాద్ వంద పుస్తకాలను శనివారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విజ్ఞానాన్ని పెంపొందించుకునేందుకు ప్రతి విద్యార్థి నిత్యం అధ్యయనం చేయాలన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులకు ఆయనకు అభినందనలు తెలిపారు.

వరద బాధితులకు వితరణ

సత్తుపల్లి, సెప్టెంబర్ 28: పట్టణంలోని వాణీ గురుకులం, వాణీ విద్యాలయం, పాఠశాలల ఆధ్వర్యంలో ఖమ్మం వరద బాధితుల సహాయార్థం రూ.50 వేలు నగదును శనివారం ఎమ్మెల్యే మట్టా రాగమయికు పాఠశాల కరస్పాండెంట్ ఒగ్గు భగవాన్‌రెడ్డి, విద్యార్థుల ఆధ్వర్యంలో అందజేశారు.

ప్రధానోపాధ్యాయులకు శిక్షణ

వైరాటౌన్, సెప్టెంబర్ 28: వైరా ఎంఈవో కొత్తపల్లి వెంకేటేశ్వర్లు ఆధ్వర్యంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శనివారం ప్రశస్త్ యాప్ నందు శిక్షణా కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. జిల్లా విద్యాశాఖ సీఎంవో రాజశేఖర్ పాల్గొని హెచ్‌ఎంలకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు జి.మాధవరావు, డి.సత్యనారాయణ, ఆర్‌పిలు, విజయ్, సూరయ్య, పిచ్చయ్య, ఐఈఆర్‌పిలు తాళ్లూరి రవికుమార్, అజిత, ఎంఐఎస్ రాంబాబు, సిసివో నాగేశ్వరరావు, సీఆర్‌పీలు రవిబాబు, ఏసుకృప, సైదమ్మ తదితరులు పాల్గొన్నారు.

జీవిత పోరాటానికి స్ఫూర్తి 'జాషువా'

రఘునాథపాలెం, సెప్టెంబర్ 28: తెలుగు సాహితీ జగత్తులో జాషువాది ప్రత్యేక స్థానం అని తెలంగాణ సామాజిక ఉద్యమకారుల ఫోరం నాయకుడు పొట్టం చంద్రశేఖర్‌రావు అన్నారు. శనివారం గుర్రం జాషువా జయంతి వేడుకలను ఖమ్మంలోని ఆ సంఘం కార్యాలయంలో నిర్వహించా రు. జాషువా రాసిన గబ్బిలం, గిజిగాడు, ఫిరదౌసి చా లా ప్రసిద్ధి చెందినట్లు తెలిపారు. నాయకులు ముల్క సురే శ్, డాక్టర్ ఆంజనేయులు, పగిడిపల్లి వెంకటేశ్వర్లు, సంగమేశ్వరరావు, ఎస్ లక్ష్మి, ఆదినారాయణ, దశరథరామ్ తదితరులు పాల్గొన్నారు.

తిరుమలాయపాలెంలో..

తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 28: తిరుమలాయపాలెంలో శనివారం విశ్వకవి గుర్రం జాషువా జయంతిని నిర్వహించారు. తొలుత జాషువ చిత్రపటానికి పూల మాల వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో వివిధ ప్రజాసంఘాల నాయకులు నేలమర్రి నగేందర్, గుగ్గిళ్ల అశోక్, మాజీ ఎంపీటీసీ గుగ్గిళ్ల అంబేద్కర్, కొమ్ము పూలే, గంట వీరయ్య, రామగోపాల్, రాంబాబు పాల్గొన్నారు.

పదవీ విరమణ పొందిన హెచ్‌ఎంకు సన్మానం

తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 28: మండలంలోని పిండిప్రోలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల్లో పనిచేసి పదవీ విరమణ పొందుతున్న హెచ్‌ఎం లక్ష్మీసుజాతను ఉపాధ్యాయులు, గ్రామస్తులు శనివారం సన్మానించారు. పలువురు మాట్లాడుతూ ఉన్నతమైన సమాజాన్ని నిర్మించడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని తెలిపారు. నేతలు మనోహర్‌రాజు, ఏవీ నాగేశ్వరరావు, రాయల రవికుమార్, దొండేటి నాగేశ్వరరావు, ఎస్‌ఎంసీ మాజీ చైర్మన్ పరికపల్లి చంద్రశేఖర్, తాత రవీందర్ కాంప్లెక్స్ పాఠశాలల హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

'మిస్ట్'లో స్వచ్ఛతా హీ సేవ

సత్తుపల్లి టౌన్, సెప్టెంబర్ 28: స్థానిక మదర్‌థెరిస్సా అటానమస్ ఇంజినీరింగ్ కళాశాలలో శనివారం స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా కళాశాలలో ఎన్ఎస్ఎస్ విద్యార్థులకు సెమినార్ నిర్వహించారు. విద్యార్థులు కళాశాల ఆవరణలో మొక్కలు నాటారు. జాకీర్‌హుస్సేన్, ఎంవీ రామచంద్రరావు, కే.రామకృష్ణారెడ్డి, వివిధ విభాగాల అధిపతులు, ఎన్ఎస్ఎస్ వలంటీర్లు పాల్గొన్నారు.

కుల నిర్మూలన కోసం పోరాడుదాం

సత్తుపల్లిటౌన్, సెప్టెంబర్ 28: జ్యోతిరావు పూలే, సావిత్రిపూలే స్థాపించిన సత్యశోధన సంస్థలు ఏర్పడి 151 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా కుల నిర్మూలన కోసం పోరాటం చేయాలని సీపీఐ(ఎం.ఎల్) మాస్‌లైన్ జిల్లా కార్యదర్శి గోకినేపల్లి వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. శనివారం సత్తుపల్లి నీలం రామచంద్రయ్యభవనంలో సదస్సులో ఆయన మాట్లాడారు. సమాజాభివృద్ధి కోసం కృషి చేసిన వారి త్యాగాల బాటలో పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. కోర్స వెంకటేష్, ఒగ్గు నాగిరెడ్డి, దుంప రాఘవులు, కందిమల్ల ప్రసాద్, పాండ్ల దుర్గా, హనుమంతరావు, బేతి దుర్గ పాల్గొన్నారు.

కొణిజర్లలో..

కొణిజర్ల, సెప్టెంబర్ 28: మండలంలోని ఎల్లన్ననగర్‌లో సీపీఐ(ఎం.ఎల్) మాస్‌లైన్ ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే, సావిత్రిపూలే చిత్రపటాలకు పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ నెల 24 నుంచి 30 కుల నిర్మూలన ఆచరణాత్మక కార్యక్రమంలో భాగంగా ఎల్లన్ననగర్‌లో నిర్వహించారు. గోగుల సోములు, ఎత్తర రమేష్, రాపోలు కృష్ణ, గండికోట రమేష్, ఆలకుంట శ్రీను, ఆలకుంట వెంకన్న, రావూరి శ్రీను, పెద్దరాములు పాల్గొన్నారు.

సత్తుపల్లిలో 231 కేసులు పరిష్కారం

మాట్లాడుతున్న జడ్జి శ్రీనివాస్

సత్తుపల్లి, సెప్టెంబర్ 28: కోర్టు కేసుల్లో రాజీ మార్గమే రాజమార్గమని 6వ అదనపు జిల్లా జడ్జి మారగాని శ్రీనివాస్ అన్నారు. శనివారం స్థానిక కోర్టు ఆవరణలో జరిగిన జాతీయ లోక్ అదాలత్‌తో మొత్తం 231 కేసులు పరిష్కరించినట్లు ఆయన తెలిపారు. ఆడమ్స్, రామచంద్రారెడ్డి, కిరణ్, బోయినపల్లి రవి, న్యాయవాదులు, కక్షిదారులు పాల్గొన్నారు.

విద్యార్థి ఉద్యమాలను బలోపేతం చేయాలి

ఖమ్మం ఎడ్యుకేషన్, సెప్టెంబర్ 28 : ప్రగతిశీల విద్యార్థి ఉద్యమాలను బలోపేతం చేయడం ద్వారానే విద్యారంగ సమస్యలు పరిష్కారమవుతాయని పీడీఎస్‌యూ మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల అశోక్ అన్నారు. పీడీఎస్‌యూ 50 వసంతాల స్వర్ణోత్సవ సభ సందర్భంగా వందలాది మంది విద్యార్థులతో పెవిలియన్ గ్రౌండ్ నుంచి భక్తరామదాసు కళాక్షేత్రం వరకు ర్యాలీ నిర్వహించారు. పీడీఎస్‌యూ నాయకులు పుల్లయ్య, సంధ్య, శరత్, సురేష్, ఝాన్సీ, లక్ష్మణ్, వెంకటేష్, శ్రీకాంత్, వినయ్ పాల్గొన్నారు.

కరాటేలో స్మార్ట్‌కిడ్జ్ విద్యార్థుల ప్రతిభ

ఖమ్మం ఎడ్యుకేషన్, సెప్టెంబర్ 28: నగరంలోని స్మార్ట్‌కిడ్జ్ పాఠశాల విద్యార్థులు కరాటే పోటీల్లో సత్తా చాటి బహుమతులు గెలుచుకున్నారని కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణచైతన్య తెలిపారు. పాఠశాలకు చెందిన అభయ్‌కృష్ణ, వర్షిత్, యక్షిత్, శ్రీతన్వి, నిరూప పలురకాల కరాటే బెల్టులు కైవసం చేసుకున్నారన్నారు. విద్యార్థులను డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, కరాటే మాస్టర్ ఎర్ర నరేశ్, ఉపాధ్యాయులు అభినందించారు.

పీఆర్‌టీయూ మండల కమిటీ ఎన్నిక

రఘునాథపాలెం, సెప్టెంబర్ 28: పీఆర్‌టీయూ మండల కమిటీ సమావేశం శనివారం సంఘం కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా నూతన కమిటీ ఎన్నిక జరిగింది. అధ్యక్ష, కార్యదర్శులుగా వీవీ పాలెం ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు గుర్రం కేశవరావు, ప్రధాన కార్యదర్శిగా పరికలబోడు తండా ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం తూమాటి సైదుబాబును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షుడిగా సీహెచ్ వెంకటేశ్వర్లు, అసోసియేట్ అధ్యక్షుడిగా ఎం తిరుపతిరావు, ఉపాధ్యక్షుడిగా ఎన్ నర్సింహారావు, పీ సత్యం, కార్యదర్శులుగా ముకుందరావు, వెంకట కిషోర్, మహిళా ఉపాధ్యక్షురాలిగా పీ రెబాక, చందన, మహిళా కార్యదర్శులుగా అరుణ, మహతి, సుజాతను నియమించారు. ఈ ఎన్నికలో సంఘం జిల్లా అధ్యక్షుడు ఎలమద్ది వెంకటేశ్వర్లు, జిల్లా ప్రధాన కార్యదర్శి రామిశెట్టి రంగారావు పాల్గొన్నారు.

బస్‌పాసులను సద్వినియోగం చేసుకోవాలి

పెనుబల్లి, సెప్టెంబర్ 28: 50 శాతం రాయితీతో ఇస్తున్న బస్‌పాస్‌లను దివ్యాంగులందరూ సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి అన్నారు. శనివారం కల్లూరు నూతన బస్టాండ్‌లో అర్హులైన దివ్యాంగులకు 50 శాతం రాయితీతో కూడిన బస్‌పాస్‌లను ఆమె అందజేశారు. డిపో అసిస్టెంట్ మేనేజర్ పీ.విజయశ్రీ, విలేజ్ బస్‌ఆఫీసర్ కిన్నెర ఆనందరావు, కంచి సామ్సన్, నాయకులు పసుమర్తి చంద్రరావు, భాగం ప్రభాకర్‌చౌదరి, ఆళ్లకుంట నరసింహారావు, యనుమల రుక్మిణి తదితరులు పాల్గొన్నారు.

కొణిజర్లలో కాంగ్రెస్ ఫ్లెక్సీ రగడ

ఫ్లెక్సీను చింపివేసిన దండుగులు

కొణిజర్ల, సెప్టెంబర్ 28: కొణిజర్లలో ఫ్లెక్సీ చింపివేత రగడకు దారి తీసింది. కొణిజర్లలోని అంబేద్కర్‌సెంటర్‌లో రాష్ట్ర మంత్రులు పొంగులేటి, తుమ్మల, డిప్యూటీ సీఎం భట్టితో ఉన్న ఫ్లెక్సీని కాంగ్రెస్ అభిమానులు ఏర్పాటు చేశారు. ఈ ఫ్లెక్సీని దుండగులు చింపివేశారు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ కార్యకర్తలు, అభిమానులు దుండగులను శిక్షించాలని కొణిజర్ల పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ

సౌండ్‌సిస్టం, పుస్తకాలను అందిస్తున్న ఆర్జేసీ కృష్ణ

ఖమ్మం ఎడ్యుకేషన్, సెప్టెంబర్ 28 : నగరంలోని వరదల వల్ల ఇబ్బందులు పడుతున్న నయాబజార్ ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు ఎస్‌బీఐటీ విద్యాసంస్థల చైర్మన్ ఆర్జేసీ కృష్ణ అండగా నిలిచారు. ఎన్ఆర్ఐ సంస్థ ఆష్నా ఆధ్వర్యంలో 300 మందికి దుప్పట్లు, పాఠ్యపుస్తకాలు పంపిణీ చేశారు. ప్రార్థనకు వినయోగించేందుకు వీలుగా పాఠశాలకు సౌండ్ సిస్టంను అందజేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం సుధారాణి, త్రినాథ్, మధుపులి, కార్తీక్ పాల్గొన్నారు.

విహార యాత్రలతో విజ్ఞానం

పెనుబల్లి, సెప్టెంబర్ 28: విహార యాత్రలతో విజ్ఞానంతో పాటు, మానసిక ఉల్లాసం పెంపొందుతుందని జిల్లా టూరిజం అధికారి బీ. సుమన్‌చక్రవర్తి అన్నారు. శనివారం ఖమ్మం మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినులతో జిల్లాలోని పులిగుండాల అభయారణ్యం విహారయాత్రలో టూరిజం అధికారి పాల్గొన్నారు. జిల్లా టూరిజం అధికారి మాట్లాడుతూ.. ప్రపంచ పర్యాటక దినోత్సవం పురస్కరించుకొని విహారయాత్ర చేపట్టడం జరిగిందన్నారు. విహారయాత్రలో విద్యార్థినులు ఉల్లాసంగా గడిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ పద్మావతి, ఎన్ఎస్ఎస్ పీవో పీ.కుమారస్వామి, అధ్యాపకులు శ్యామలాదేవి, శైలజ, గాయత్రి, సింధు, ఫారెస్టు బీట్ అధికారి పాల్గొన్నారు.

బ్రాహ్మలకుంట్లలో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం



సోదాల్లో పాల్గొన్న పోలీసు సిబ్బంది

పెనుబల్లి, సెప్టెంబర్ 28: మండల పరిధిలోని బ్రాహ్మలకుంట్ల గ్రామంలో ఖమ్మం డీసీపీ నరేష్, కల్లూరు ఏసీపీ రఘు ఆధ్వర్యంలో శనివారం తెల్లవారుజామున కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాంలో భాగంగా తనిఖీలు నిర్వహించారు. సరైన పత్రాలు లేని 25 మోటార్ సైకిళ్లను సీజ్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. మొత్తం 150 మంది పోలీసు సిబ్బందితో ఈ తనిఖీలు నిర్వహించారు. కార్యక్రమంలో సీఐ లింగం, ఎస్సై వెంకటేష్, డివిజన్ పోలీసులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

కారేపల్లి, సెప్టెంబర్ 28: విజయవాడ–హైదరాబాద్ జాతీయ రహదారిపై శనివారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో మండలానికి చెందిన యువకుడు మృతి చెందాడు. కుటుంబ సభ్యులు తెలిపిన ప్రకారం.. మండల పరిధిలోని పెద్దమడెంపల్లికి చెందిన ఎజ్జు రవిందర్‌తేజ (24)ఖమ్మం ఆర్టీసీ బస్టాండ్ నుంచి బస్సులో హైదరాబాద్ వెళ్తున్నాడు. చౌటుప్పల్ మండలం ఎల్లంబావి గ్రామ సమీపంలో రవిందర్‌తేజ ప్రయాణిస్తున్న బస్సు మరమ్మతుకు గురైంది. దీంతో రవిందర్ డ్రైవర్‌తో పాటు కిందకు దిగగా వెనుక నుంచి వేగంగా వచ్చిన కంటైనర్ ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు.

నలుగురిపై కేసు నమోదు

చింతకాని, సెప్టెంబర్ 28: మండలంలోని రామకృష్ణాపురం గ్రామానికి చెందిన కన్నెబోయిన ఉపేందర్‌కు పందిళ్ళపల్లిలో కోళ్ల ఫామ్ ఉన్నది. ఫామ్ వద్ద శనివారం వివాదం చోటుచేసుకుంది. కన్నెబోయిన అంజయ్య, శ్రీను, శ్రీనివాస్, సాయికిరణ్ కలిసి ఉపేందర్‌కు చెందిన కోళ్ల ఫామ్ వద్ద ఉన్న సీసీ కెమేరాలు ధ్వంసం చేయడంతో పాటు ఫామ్‌లో ఉన్న కోళ్లను బయటకు వదిలిపెట్టారు. తనకు రూ.60వేలు నష్టం జరిగిందని పోలీస్‌స్టేషన్‌లో ఉపేందర్ ఫిర్యాదు చేశాడు. ఉపేందర్ ఫిర్యాదు మేరకు నలుగురు వ్యక్తులపై కేసు చేసినట్లు ఎస్సై షేక్ నాగుల్‌మీరా తెలిపారు.

బాలుడిపై వీధి కుక్కల దాడి

కొణిజర్ల, సెప్టెంబర్ 28: మండల పరిధిలోని బస్వాపురంలో వేముల దుర్గారావు కుమారుడు వినయ్‌కుమార్(5) ప్రభుత్వ పాఠశాల నుంచి ఇంటికి వస్తుండగా వీధికుక్కలు దాడి చేశాయి. వెంటనే గ్రామస్తులు బాలుడిని కొణిజర్ల హాస్పిటల్‌కు తరలించి చికిత్స అందిస్తున్నారు. కుక్కల దాడులతో తల్లిదండ్రులు, బంధువులు, గ్రామస్తులు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు.

గంజాయి స్వాధీనం

పెనుబల్లి, సెప్టెంబర్ 28: మండలంలోని బయ్యన్నగూడెం గ్రామం వద్ద బైక్‌పై తరలిస్తున్న 5 కేజీల గంజాయిని ఎక్సైజ్‌శాఖ పోలీసులు పట్టుకున్నారు. ఏపీకి చెందిన ఇద్దరు వ్యక్తులు భద్రాచలం నుంచి బైక్‌పై 5 కేజీల గంజాయిని గుంటూరు తీసుకెళ్తుండగా బయ్యన్నగూడెం వద్ద ఎక్సైజ్ పోలీసులు పట్టుకున్నారు. ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకొని రెండు సెల్‌ఫోన్లు, బైక్‌ను సీజ్ చేశారు.

కారు, ఆర్టీసీ బస్సు ఢీ.. పలువురికి స్వల్ప గాయాలు

కొణిజర్ల, సెప్టెంబర్ 28: మండలంలోని పల్లిపాడు–కొణిజర్ల గ్రామాల మధ్య ఆర్టీసీ బస్సు– కారు ఢీకొన్న ఘటనలో పలువురికి స్వల్ప గాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మణుగూరు నుంచి ఖమ్మం వెళ్తున్న ఆర్టీసీ బస్సు ఎన్ఎస్పీ కెనాల్ సమీపంలో ఉన్న గుంతలను తప్పించబోయి కారును ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కారులో ఉన్న వారికి స్వల్ప గాయాలయ్యాయి.

మృతదేహం లభ్యం

వేంసూరు, సెప్టెంబర్ 28: మూడు రోజుల క్రితం మున్నేరు వాగులో గల్లంతైన తుంగవారికాలనీకు చెందిన తుంగ రామారావు(52) శనివారం మృతదేహం శివాపురం పరిసర ప్రాంతాల్లో లభ్యమైనట్లు ఎస్సై వీరప్రసాద్ ధృవీకరించారు. అక్కడే పంచనామా నిర్వహించి అనంతరం కుటుంబసభ్యులకు అప్పగించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

ఆలయంలో చోరీకి యత్నం

వైరారూరల్, సెప్టెంబర్ 28: మండలంలోని గొల్లపూడి గ్రామ శివారు పులిగుట్ట లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శుక్రవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు చోరీకి యత్నించారు. శనివారం ఉదయం పూజలు చేసేందుకు వెళ్లిన అర్చకులు చోరీ యత్నం జరిగిన విషయాన్ని గుర్తించి ఆలయ ఈవో ప్రసాద్‌కు సమాచారం ఇచ్చారు. ఈవో ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

విద్యుదాఘాతంతో వ్యక్తి మృతి

వైరాటౌన్, సెప్టెంబర్ 28: వైరా మున్సిపాలిటీ పరిధిలో లీలాసుందరయ్యానగర్‌లో విద్యుదాఘాతంతో చెరుకుమల్లి సీతయ్య (42) మృతిచెందాడు. సీతయ్య ఉదయం 5 గంటల సమయంలో తన ఇంటి ముందు మోటారుతో నీళ్ళు చల్లుతూ ప్రక్కనే ఉన్న షాప్ లైటింగ్ బోర్డు ఐరన్ స్థంభాన్ని పట్టుకోవడంతో విద్యుత్ షాక్ తగిలి అక్కడికక్కడే మృతిచెందాడు. సీతయ్య వైరాలోని ఐఎంఎల్ డిపోలో లిక్కర్ కంపెనీ రిప్రజెంటేవ్‌గా పనిచేస్తున్నాడు. ఎస్సై భాగ్యరాజ్ కేసు నమోదు చేశారు.